# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : శనివారం 24 మే 2025

DIGITAL EDITION


## రాజీవ్ యువ వికాస్..

### తొలి విడతలో లక్ష రూపాయల రుణాలు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద రేవంత్ సర్కార్ స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేయనుంది.తొలి విడతలో లక్ష రూపాయలు రుణాలు మంజూరు చేయాలని నిర్ణయించింది. జూన్ రెండో న అర్హులైన ఐదు లక్షల మందికి మంజూరు పత్రాలు జారీ చేస్తారు. కేటగిరి -1,2 యూనిట్లలో అర్హులైన 1.32 లక్షల మంది లబ్ధిదారులకు పథకం వెంటనే అమలు చేసేందుకు రూ.1,100 కోట్లు అవసరమని అంచనా వేసింది మిగతా కేటగిరీలు 2,3,4లకు రెండు మూడు విడతల్లో మంజూరు చేయాలని భావిస్తుంది.

## కాంగ్రెస్ వదిలిన బాణం .

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.



## 'కేంద్రంతో కలిసి పనిచేస్తా.. అభివృద్ధే నా లక్ష్యం'



ప్రజా గొంతుక డెస్క్ మెదక్ అంటే ఇందిరమ్మ, ఇందిరమ్మ అంటే మెదక్ అని పేర్కొన్నారు. నారాయణ్‌ఖేడ్ అభివృద్ధికి ప్రత్యేక సమీక్ష నిర్వహించి కావాల్సిన నిధులు కేటాయిస్తామని చెప్పారు. "పటాన్‌చెరు ప్రాంతం ఒక మినీ ఇండియా. ఈ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్న సమయంలోనే అభివృద్ధి జరిగింది.సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే రైతులకు రుణమాఫీ చేశాం. దాంతో పాటుగా రైతు భరోసా అమలు చేశాం. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం.మహిళా సాధికారతను ప్రోత్సహిస్తున్నాం. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం కేంద్రంతో కలిసి పనిచేయడానికి నేను రెడీ. ఎవరు ఏమనుకున్నా? ఎన్ని కూతలు కూసినా పట్టించుకోను. పంచదార పరిశ్రమ కోసం సహకారం సంఘం ఏర్పాటు చేసుకుంటే.. నిమ్జ్‌లో 100 ఎకరాలు భూమి కేటాయించి. నిధులు కూడా ఇస్తాం" అని చెప్పారు.

## కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్



ప్రజా గొంతుక డెస్క్ అర్హులైన లబ్ధిదారుల వివరాలు ఈ నెల 25వ తేదీ నుంచి మొబైల్ ఫోన్ లకు మెసేజ్ లు వస్తాయని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. వచ్చే నెల నుంచి వారికి సన్న బియ్యం పంపిణీ చేపట్టనుంది.కొత్తగా మంజూరైనవారికి మే 25 నుంచి మొబైల్ లకు మెసేజ్ లు వస్తాయని పౌర సరఫరాల శాఖ పేర్కొంది. కొత్త రేషన్ కార్డుదారులకు వచ్చే నెల సన్నబియ్యం పంపిణీ ఉంటుందని స్పష్టం చేసింది. గ్రామ సభల ద్వారా ఎంపికైన వారికి కొత్త కార్డులు మంజూరు చేసినట్లు వివరించింది.

## మైక్రోసాఫ్ట్, గూగుల్‌లో వేలాది ఉద్యోగుల తొలగింపు




ప్రజా గొంతుక డెస్క్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ కోతలు తీవ్రమవుతూ, భవిష్యత్‌పై అనేక అనిశ్చితులను కలిగిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక వాతావరణం, మార్కెట్‌లో మారుతున్న వ్యూహాలు, అంతకు మించి కృత్రిమ మేధ (%ూ×%) పెరుగుతున్న ప్రాముఖ్యత ఇవన్నీ కలసి టెక్ ఉద్యోగుల జీవన మార్గాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తున్నాయి.ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు 130కి పైగా టెక్ కంపెనీలు కలిసి 61,000 మంది ఉద్యోగులను తొలగించాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 13న మైక్రోసాఫ్ట్ ఏకంగా 6,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. మార్కెట్లో పోటీని తట్టుకుని నిలబడటానికీ, కంపెనీ పునర్వ్యవస్థీకరణ లక్ష్యాలను చేరుకోవడానికీ ఈ కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. గూగుల్ 200 మందిని, అమెజాన్ 100 మందిని, వాల్‌మార్ట్ 1500 మందిని ఉద్యోగ విరమణకు గురిచేసింది. ఇవి కేవలం ఒక నెలలోనే జరిగిన పరిణామాలు కావడం గమనార్హం.

## డీకే అరుణకు కేంద్రం కీలక బాధ్యతలు

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ ఎంపీ డీకే అరుణకు కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ ఛైర్ పర్సన్‌గా డీకే అరుణని నియమించారు.పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈ పదవి ద్వారా డీకే అరుణ తెలంగాణలో ఏ గోడౌన్‌లోనైనా తనిఖీలు చేయొచ్చు ఆహార ధాన్యాల నాణ్యత పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవచ్చు ఈ అవకాశం కల్పించినందుకు ప్రధాని మోదీకి లోక్‌సభ సభ్యురాలు డీకే అరుణ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం నా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ బాధ్యత ద్వారా తెలంగాణలో ఆహార భద్రతను బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తాను, అని ఆమె పేర్కొన్నారు. కాగా డీకే అరుణ స్వస్థలమైన గద్వాల పట్టణంలో ఈ నియామకం సందర్భంగా ఆమె అభిమానులు, బీజేపీ కార్యకర్తలు కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## రికార్డు స్థాయిలో శ్రీవారు భక్తులకు దర్శనం





ప్రజా గొంతుక డెస్క్ ఏడాది వేసవిలో రద్దీ క్రమేణా పెరుగుతోంది. తిరుమలలో గత వారం రోజులుగా భక్తుల తాకిడి పెరిగింది. సాధారణంగా గురువారం ఉదయం తిరుప్పావడ సేవ, సాయంత్రం పూలంగి సేవ ఉన్న కారణంగా భక్తులకు దర్శన సాధారణంగా రెండు మూడు గంటలు పైగా తగ్గుతుంది. కాగా, ప్రతీ గురువారం సాధారణంగా కేవలం 62 నుండి 63 వేల మంది భక్తులు మాత్రమే శ్రీవారిని దర్శించుకుంటారు. అయితే నిన్న (గురువారం) అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి నేతృత్వంలో, తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ, దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. దీంతో, తొలిసారి గురువారం నాడు 72,579 మంది శ్రీవారిని దర్శించుకున్నారు.ఇంత పెద్ద మొత్తంలో భక్తులకు దర్శనం దక్కటం పైన అదనపు ఈవో విశేష కృషి చేసిన అన్ని విభాగాల సిబ్బందిని అభినందించారు.




## పోయిన బంగారాన్ని గంటలో బాధితులకు

# అప్పజెప్పిన బూర్గంపాడు ఎస్సై


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో ఈస్ట్ గేటు ప్రాంతంలో బంగారాన్ని పోగొట్టుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంటనే రంగంలోకి దిగి బూర్గంపాడు ఎస్సై రాజేష్ వారి సిబ్బంది విచారణ చేశారు.సుమారు 25 తులాల బంగారం బండి పై వెళ్తూ పోగొట్టుకున్న బాధితుడికి అండగా నిలిచి వారి బంగార వస్తువులను గంట సమయంలో అందజేయడం జరిగింది.ఈ క్రమంలో ఎస్సై రాజేష్ కి, బంగారం విచారణలో సహకరించినటువంటి ఐటిసి హెచ్ఆర్ శ్యామ్ కిరణ్ కి, ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ కి ధన్యవాదాలు బాధితులు తెలియజేశారు.పోలీసులంటే భరోసా.పోలీసులంటే నమ్మకం.నాల్గవ సింహం.తన సొత్తు గంటలో చేదించి అందించినందుకు ఆ కుటుంబం వీరందరికీ ఎంతో రుణపడి ఉన్నట్లు హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నారు.




## పుస్తె మట్టెలు అందజేసిన మాజీ

# జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 23 : మెదక్ జిల్లా.శివంపేట మండలం, పోతుల బొగుడ గ్రామంలో కొలిచెల్మే లక్ష్మి భిక్షపతి కూతురు సౌందర్య వివాహానికి ఆపద్బాంధవుడు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పత్రాల పెంట గౌడ్,యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్,మల్కని నాగరాజ్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,శివ కుమార్,స్వామి గౌడ్,గద్దె శ్రీకాంత్,రవి,బాబు,లక్ష్మణ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపిల్లకు అండగా నిలిచిన

# బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 23:మెదక్ జిల్లా. నర్సాపూర్ మండలం,బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన (పేర్క) సుబ్బూరి మాధవి %ఒ% మహేష్ దంపతుల కూతురు నాగేశ్వరి వివాహానికి పుస్తెమెట్టలు బహుకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే కాంగ్రెస్ నాయకులు హిందూ బీసీ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,బండారి క్రాంతి చేతుల మీదుగా పుస్తె మెట్టెలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,బిజిఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్,మాజీ సర్పంచ్ ఆకుల నర్సింలు,మాజీ ఎంపిటిసి ఆనంద్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ కొండలు, హిందూ బిసి మహాసభ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెద్ద నరసన్న, శేఖర్,సుబ్బూరి సందీప్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకల్లో పాల్గొన్న

# రాష్ట్ర యువ నాయకులు...

–కేఎంఎస్ శ్రావణ్ కుమార్ రాయల్ యూత్ కాంగ్రెస్ నాయకులు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజా గొంతుక):గద్వాల్ జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ లో యూత్ కాంగ్రెస్ మల్దకల్ మండలం వైస్ ప్రెసిడెంట్ రవి సోదరుడు వివాహా వేడుకల్లో పాల్గొన్నరాష్ట్ర యువ నాయకులు కేఎంఎస్ శ్రావణ్ కుమార్ రాయల్ యూత్ కాంగ్రెస్ గద్వాల జిల్లా జనరల్ సెక్రటరీ కె.యం.ఆర్.యేసు యూత్ కాంగ్రెస్ మండలాల ప్రెసిడెంట్ లు వైస్ ప్రెసిడెంట్ లు ఆత్మీయ మిత్రులు పాల్గొని నూతన దంపతులకు పెళ్లి శుభా కాంక్షలు తెలియజేయడం జరిగింది.



## ఆడపడుచు వివాహానికి

# ఆర్థిక సహాయం.

అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 23: మెదక్ జిల్లా.శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామంలో సాకలి లింగం స్వప్న కూతురు పూజ వివాహానికి ఆపద్బాంధవుడు, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, నాయిని వేమారెడ్డి, నాయిని రామ్ రెడ్డి, చరివిరాల అశోక్ గుప్త, కుమ్మరి వీరేశం, చిక్కుడు కృష్ణ, ఊట్ల శ్రీనివాస్, సాకలి ప్రసాద్, బొగ్గుల కుమార్, చిక్కుడు గోపాల్, నారాయణ, సాయిలు గౌడ్, కండేగారి కృష్ణ, బొగ్గుల శ్రీకాంత్, గంట శ్రీనివాస్, బొగ్గుల ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో వివాహ వేడుకకు హాజరైన...

### బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్య,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యఅలంపూర్ నియోజ కవర్గంలోని అయిజ మండలం ఉప్పల గ్రామానికి చెందిన మర్ల తిప్పన్న ఆహ్వానం మేరకు మాజీ ఎంపీటీసీ నరసింహులు యాదవ్ కుమార్తె (మేఘన వెడ్స్ బాలాజీయాదవ్ )ల ఐజ ఫంక్షన్ హాల్ నందు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించారుఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పులికల్ గోవర్ధన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఖ

## బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు

# తెలిపిన పెద్దపులి రవి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 23:మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో వాడవాడల వేస్తున్న సిసి రోడ్లకు ఎంఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద నిధులను విడుదల చేసిన కేంద్రానికి కృతజ్ఞత తెలియజేస్తూ భారత హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని శాలువాతో సత్కరించి గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేసిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెద్దపులి రవి.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి మరిన్ని కేంద్ర ప్రభుత్వ నిధులను మంజూరు చేయవలసిందిగా వినతి పత్రాన్ని అందించారు.



## జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్

## ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజా గొంతక): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామాన్ని సందర్శించి జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించిన భూ సేకరణ వివరాలు,లేఅవుట్ మ్యాప్,పెగ్ మార్కింగ్ చేసిన ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ సర్వే పనులకు నిధుల కొరత లేకపోవడంతో,ఏ విధమైన ఆలస్యం లేకుండా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు.ప్రతి రోజు ఎంత మేర భూమిపై సర్వే జరుగుతోంది,ఎన్ని ఎకరాలు పూర్తయ్యాయి అనే వివరాలను స్పష్టంగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని అన్నారు. సర్వే,పెగ్ మార్కింగ్ పనులను ఒకేసారి జరపుతూ,రైతులను చైతన్యపరచి వారి సహకారంతో భూసేకరణను సమర్థవంతంగా పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సర్వే ల్యాండ్,ఇరిగేషన్,రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తయితే ఆయకట్టు విస్తీర్ణం పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,నీటి పారుదల శాఖ ఎస్.ఈ. రహీముద్దీన్,ఆర్డీవో శ్రీనివాసరావు,ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.






## పచ్చిరొట్ట పంటల సాగు

# - నేల తల్లి బాగు

### రైతుల అవగాహన కార్యక్రమంలో డా.వి. లక్ష్మి నారాయణమ్మ

ప్రజా గొంతుక న్యూస్ మే 23 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (టేకులపల్లి )"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తల బృందం టేకులపల్లి మండలంలోని రోయగూడెంలో2025 మే 23 శుక్రవారం పర్యటించారు.. ఈ సందర్భంగా( కెవికె) సమన్వయకర్త డా వి. లక్ష్మినారాయణమ్మ మాట్లాడుతూ వానాకాలం పంటలసాగుకు ముందుగా పచ్చిరొట్ట పంటలైన జనుము, జీలుగ, పిల్లిపెసర, పెసర లాంటి పంటలను సాగు చేసి పూ పంట పుష్పించే దశకు చేరిన తర్వాత భూమిలో కలియదున్నడం ద్వారా తర్వాత షయబోయే పంటలలో 30 శాతం వరకు నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చని, తద్వారా యూరియవాడలోన్ని తగ్గించినట్లవుతుందని తెలిపారు.సహాయ వ్యవసాయ సంచాలకులు లాల్చంద్ మాట్లాడుతూ రైతులు అధిక ఆదాయాన్నిచ్చే పంటలైన ఆయిల్ పామ్, మునగ, వెదురు లాంటి పంటలను పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఉద్యాన శాస్త్రవేత్త శివ, టేకులపల్లి మండల వ్యవసాయ అధికారికి అన్నపూర్ణ, ఉద్యాన అధికారిణి స్రవంతి, విస్తరణ అధికారిణి ,శ్రావణి, వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేట విద్యార్థులు మరియు 86 మంది రైతు సోదర సోదరీమణులు పాల్గొన్నారు.



# ధ్వజస్తంభ ప్రతిష్టలు...

### ఈ కార్యక్రమానికి హాజరైన నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల గట్టు మండలం యల్లం దొడ్డి గ్రామంలో జరిగిన ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట సందర్భంగా నేడు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ స్వామివారిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గొంగళ్ళ రంజిత్ కుమార్ ను శాలువా తొ సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిబాబు గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు,విష్ణు,శ్రీనివాస్ యాదవ్,వెంకట్ రాములు అమరేష్,,భూపతి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు చెయ్యండి..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజా గొంతుక):జిల్లా లో ఉన్నా ప్రతి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని డిహెచ్ఎంఓ ని కలిసి వినతి పత్రం సమర్పించారు సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్.గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం గురి అవుతున్నారని.వారి లో చాలా మంది కి సరియైన అవగాహన లేకపోవడం వల్ల హాస్పిటల్ కు రాకుండా తీవ్ర నష్టం కి గురి అవుతున్నారని అలాంటి వారికి స్థానిక మండల పిహెచ్సి ద్వారా ప్రతి గ్రామంలో వివిధ రకాలైనా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు.. బాలిక ల్లో రక్తహీనత.. పిల్లలు పౌష్టికాహార లోపం తో జీవిస్తున్నారని ... ఇటువంటి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి... వారికి తగిన మందులు పంపిణీ చేయాలని.. అనారోగ్యం నుండి రక్షించుకునే సలహాలు సూచనలు చెయ్యాలని.. వృద్ధులకు ఆరోగ్యం పై అవగాహన కలుగజేయాలని.. ఇందుకు గాను ప్రతి మండలం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహాయం తీసుకొని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని డి ఎం హెచ్ ఓడాక్టర్ సిద్ధప్ప ను కలిసి వినతి పత్రం సమర్పించారు.




## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేపీసీ పోరుబాటలో భాగస్వాములు కావాలి

### పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు.. యలమద్ది వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని రావినూతల పాఠశాలలో శుక్రవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు పెంచడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాలతో పాటు సమాజంతో మమేకమైనప్పుడే అనుకున్న ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. తొందరలోనే ఉపాధ్యాయుల ప్రమోషన్లు,బదిలీలు ఉంటాయన్నారు. మెరుగైన పిఆర్సి పెండింగ్ డిఎల సాధన కోసం తమవంతుగా కృషి చేస్తామన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్టియు జిల్లా మండల నాయకులు రత్నకుమార్, రెబ్బ శ్రీనివాసరావు, మోతుకూరి మధు, కొమ్ము శ్రీనివాసరావు, సిహెచ్ రవికుమార్, కనకంచి రామ్మోహన్, మద్దినేని వెంకటేశ్వరరావు, తిరునగిరి స్వామి, గుడిమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నామకరణ మరియు నూతన గృహప్రవేశానికి హాజరైన...

మాజీ జడ్పీటీసీ,గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు శ్యామల,హనుమంతు నాయుడు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజా గొంతుక): గద్వాల జిల్లా కేంద్రం లోని బీసీ కాలనీ నందు మాజీ కౌన్సిలర్ కోటేష్ మనమడి నామకరణ మహోత్సవానికి హాజరై,చిన్నారినిఆశీర్వదించారు.మరియు పట్టణంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలో రైల్వే రాజుఆహ్వానం మేరకు ఆనంద్ నూతన గృహప్రవేశానికి హాజరై, నూతన శుభాకాంక్షలు తెలిపారు.వీరివెంట,మోనేష్,ఎస్.రామునాయుడు,డి.శేఖర్నాయుడు,గంజిపేటరాజు,రాయపుర ంవీరేష్,వెంకటేష్నాయుడు,శ్రీరాములు,రాజునాయుడు,వాల్మీకినాగరాజు,తిమ్మప్ప,నరసింహుల ు, రాము,కామేష్ మరియు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కి పాలాభిషేకం చేసిన వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభివృద్ధిలో భాగంగా మార్కెట్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పవర్ సిస్టం. సెంట్రల్ లైటింగ్, రోడ్ల పనుల నిర్మిణం కోసం 78 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో పట్టణంలోని అర్చన టెక్స్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చిత్ర పటాలకు వ్యాపారస్తులు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు




## గంగుల వెంకటేశ్వర్లుకు నివాళు లర్పించిన పోతినేని, పొన్నం

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్బోనకల్ సిపిఎం గ్రామ శాఖ సభ్యుడు గంగుల వెంకటేశ్వర్లు గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించారు.గంగుల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని బోనకల్లోని వారి స్వగృహం వద్ద ఉంచారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, భవన నిర్మాణ రంగం మండల కార్యదర్శి ఎస్కే బుజ్జి, భవన నిర్మాణ రంగం మండల నాయకులు గుంటి శ్రీను, బోనకల్ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, బోనకల్ గ్రామ శాఖ సభ్యులు బిల్లా విశ్వనాథం, చెన్నా లక్ష్మాద్రి ,గద్దె రామారావు, గంగుల శివ, గడ్డి కొప్పుల పుల్లయ్య తదితరులు గంగుల వెంకటేశ్వర్లకు పూలతో నివాళులర్పించారు.

## వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొన్న...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజా గొంతుక ):గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం కొండాపురం, పాగుంట,యర్సన్ దొడ్డి, గట్టు మండలం మాచర్ల, చమన్ ఖాన్ దొడ్డి, తపెట్లమోర్స్ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,ఆరగిద్ద బాలకృష్ణ నాయుడు, మహానంది రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్,మాచర్ల వెంకటస్వామి గౌడ్,గట్టు గౌస్,తిమ్మారెడ్డి,వెంకట్రాములు, రమేష్, హన్మంతు, రాజు,స్వామి,మాజీ సర్పంచ్ నర్సింహులు,ముకేరన్న,రంగస్వామి గౌడ్,నాగరాజు,బజారన్నలు తదితరులు ఉన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల వైస్ ప్రెసిడెంట్ వినోద్, యూత్ గద్వాలమండలం ప్రెసిడెంట్ కోళ్ల నర్సింహులు, ఇటిక్యాల వైస్ ప్రెసిడెంట్ విజయ్, గట్టు వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, ఆత్మీయ మిత్రులు తెలంగాణ రాష్ట్ర లీగల్ రామాంజినేయులు, డేవిడ్, దిలీప్, రాజు, జగదీష్ నాయుడు, లోకేష్ నాయుడు, నాగరాజు, అంజి,ఎల్కూర్ టీమ్ అధిక సంఖ్యలో పాల్గొని నవ దంపతులకు శుభాకాంక్షలు చెప్పడం జరిగింది అనంతపురం ప్రేమతో శ్రావణ్ కుమార్ గారిని చిరు సన్మానం చేయడం జరిగింది.





## అనారోగ్యంతో మృతి చెందిన పార్థివ దేహాలకు ఘన నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి బానోతు కొండ

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిషత్ ఎంపీఈఓగా ఉద్యోగ బాధ్యతలో ఉన్న పట్టాభి శాస్త్రి తండ్రి పట్టాభి రామశాస్త్రి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరియు మండల కేంద్రంలోని సొసైటీ గూడం పక్కన గల గంగుల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివదేహానికి కూడా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ కుటుంబంలో ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి తీరని లోటుతో పాటు కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కుటుంబ సభ్యులందరూ మనోధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని కోరారు. స్వర్గస్తులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొండ ప్రార్థించారు.



# ఆర్టికల్ 371(జె) అమలు చేయాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధిలో వెనుకబడ్డ నడిగడ్డలో ఆర్టికల్ 371(జె)అమలుచేయాలని కోరుతూ సీనియర్ సిటిజన్ పోరం కన్వీనర్ శుక్రవారం హైదరాబాద్ లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి కీ సినియర్ సిటిజన్ ఫోరం చైర్మన్ మోహన్ రావు వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై ఇటీవల ప్రధాన మంత్రి కార్యాలయానికి, నీతి అయోగ్ కి కూడా లేఖ పంపడం జరిగిందని చిన్నారెడ్డికి వివరించినట్లు మోహన్ రావు తెలిపారు.నీతి అయోగ్ ఉపాధ్యక్షులు స్పందించి లేఖ ద్వారా సంబంధిత శాఖలకు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించాలని అయన గద్వాలలో ని జూరాల ప్రాజెక్ట్ వద్ద కృషి విజ్ఞాన కేంద్రం,అలాగే ఐఐఐటి, పరిశ్రమలు,ఎయిమ్స్ ఆసుపత్తి,గద్వాలలో100 ఎకరాల రైల్వే స్థలం ఉందని ఆ స్థలంలో పరిశ్రమలు ఏర్పాటు కు కృషి చేయాలనీ చిన్నారెడ్డ్ ని కొరారు.ఆర్టికల్ 371(జె)ద్వారా కర్ణాటక రాష్ట్రంలో అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి సుమారు 1000కోట్ల రూపాయాలు నిదులు కేటాయిస్తున్నట్లు మోహన్ రావు చిన్నారెడ్డికి వివరించారు.

## అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో మొలకెత్తుతున్న ధాన్యం..

### నిద్ర మత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం - దావ వసంత సురేష్





ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ మే 23జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని శ్రీ రాంనగర్ మరియు సింగర్రావు పేట్ గ్రామాలలో అకాల వర్షాలతో తడిచిన వరి ధాన్యాన్ని రైతులు మరియు నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు మద్దతుగా రోడ్డు పై బైఠాయించి నిరసన తెలియజేసిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన ధాన్యం తీర చేతికి అందేలోగా అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్దైందనీ, ప్రభుత్వం వెంటనే స్పందించి తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.రేవంత్ ప్రభుత్వం రైతుని రాజుని చేస్తానని రోడ్డు పాలు చేసిందని అన్నారు.ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డుపై ఎక్కడికి అక్కడ రైతులు ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని గత బి ఆర్ ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి. ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, నాయకులు రాజేశ్వర్ రెడ్డి ,జలపతి రెడ్డి, గంగ రెడ్డి ,రాజమౌళి ,చంద్రయ్య, శ్రీను , రవి ,మల్లారెడ్డి, నరేష్ ,లక్ష్మణ్, లింగం మరియు పెద్ద ఎత్తున మహిళలు , రైతులు పాల్గొన్నారు.

# రామాజీపేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ మే 23 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం మే 5 నుండి జూన్ 13 వరకు జరగనుండగా అందులో భాగంగా శుక్రవారం రోజు రామాజీపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఏఈఓ పద్మావతి ఆధ్వర్యంలో పొలాస శాస్త్రవేత్త లతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా వారు రైతులకు పలు సూచనలు చేస్తూ తక్కువ మోతాదులో యూరియా వాడడం అదేవిధంగా విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వాడడం వల్ల కలిగే నేలలో సారవంతం తగ్గుతుందని అందుకే రైతులు సేంద్రియ వ్యవసాయం జీవన ఎరువుల వినియోగము తో నేలను సంరక్షించవచ్చని , భూసార పరీక్షలు చేయించుకుని దానికి సరిపడా మోతాదులో ఎరువులు వాడడం వల్ల భూమి క్షారత్వం కోల్పోకుండా ఉండి అధిక దిగుబడులు వస్తాయని, పంట మార్పిడి చేయడం వల్ల చీడపీడల నివారణ నుండి పంటలను కాపాడుకోవచ్చని మరియు నీటి వినియోగం గూర్చి కూడా రైతులకు వివరించారు మరియు రైతులు వారి యొక్క సందేహాలకు సమాధానాలు ఇస్తూ అన్నదాతలకు శాస్త్రవేత్తలు డాక్టర్ సైదా నాయక్ అసోసియేట్ డీన్, డాక్టర్ శేషు అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డాక్టర్ సతీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పొలాస అగ్రికల్చర్ కాలేజ్ జగిత్యాల వారి అవగాహన కల్పించారు . ఏ ఈ ఓ పద్మావతి మాట్లాడుతూ గ్రామంలో రైతులకు పంటలపై అవగాహన పెంచుకొని ఏదైనా సమస్య ఉన్నచో , ఏ సమయంలో ఏ పంటలు వేసుకోవాలనే రైతులు వాటి వివరాల కోసం నన్ను ప్రదించినచో వారికి ఎల్లప్పుడూ సలహాలు ఇస్తూ సంబంధిత అధికారుల వివరాలు రైతులకు ఇవ్వగలనని తెలిపారు .



## గంగమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గంగమ్మ ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజి రెడ్డి మహేందర్ గౌడ్ మహిపాల్ రెడ్డి రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల సాగర్ హనుమన్లు రాజిరెడ్డి మహేష్ సంతోష్ నర్సయ్య గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు..



## వలిగొండలో జూన్ 7,.8.న బొడ్రాయి పండుగ

వలిగొండ మే 23 ప్రజా గొంతుక ప్రతినిధి.మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం పురోహితులు నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో శ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి పండగ జూన్ 7,8 న నిర్వహించాలని తీర్మానం చేశారు అనంతరం గ్రామ పురోహితులు మాట్లాడుతూ జూన్ 7 తారీకు శనివారం రోజున శ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారికి గణపతి పూజ, పుణ్యవచనం, పంచామృతాలు అభిషేకము హోమం నివేదన తర్వాత ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆడపడుచులచే జలభిషేకం, నిర్వహిస్తారు మంత్రపుష్పం అదే రోజు బలిహరణ ఉంటుంది జూన్ 8 ఆదివారం రోజున అమ్మవారి అలంకరణ తర్వాత ఉదయం 10 గంటలకు నుండి వడి బియాలు పోసుకొని బోనాలు సమర్పించాలని అర్చకులు తెలిపారు

## దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థలు అందించాయి

### బిబి ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మూడ్ శోభన్ నాయక్




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థలే అందించాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మూడ్ శోభన్ అన్నారు. శుక్రవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చందన హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు మూడోవ రోజునా మొదటి క్లాస్ భారత జాతీయోద్యమం మూడ్ శోభన్ నాయక్ బోధించారు, రెండో క్లాసును దోపిడీబిదోపిడీ పద్ధతులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి బోధించడం జరిగింది అనంతరం శోభన్ నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. జలియన్‌వాలాబాగ్ దురంతం అనంతరం విద్యాసంస్థలు పోరాట స్ఫూర్తితో రగిలాయి. జాతీయోద్యమం సైతం విద్యార్థులను స్వతంత్ర సంగ్రామంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థులు పోషించిన పాత్ర అనిర్వచనీయం. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వంటి ఎందరో పోరాట యోధులను విద్యార్థి లోకం దేశ ప్రజలకు అర్పించింది. స్వాతంత్ర్యానంతరం కూడా విద్యార్థిలోకం ఇటువంటి చైతన్యవంతమైన పాత్రనే పోషించింది. కులవివక్ష, వరకట్నం, మహిళా సమస్యలు, అవినీతి, ఆర్థిక అసమానతలపై గళం విప్పింది. విద్యార్థుల చొరవతో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అర్థవంతమైన చర్చలకు, ప్రజాస్వామ్య ప్రక్రియకు వేదికలుగా మారాయి. జాతి రత్నాలుగా ఖ్యాతి గాంచిన ఎందరో మేథావులను, దేశం గర్వించదగ్గ నేతలను విద్యాసంస్థల్లో విరాజిల్లిన ఈ ప్రజాతంత్ర వాతావరణమే అందించింది. ఇక్కడ సాగిన మేథోమథనం నుండే తొలితరం, మలితరం జాతీయ నాయకుల మస్తిష్కాలు వికసించాయి. అనంతర కాలంలో దేశాభివృద్ధికి తమ వంతు పాత్రను వారు పోషించారు. ప్రజాతంత్ర, సామాజిక ఉద్యమాల్లో విద్యార్థులు గణనీయమైన పాత్ర పోషించారు. 90వ దశకంలో ప్రారంభమైన సరళీకరణ ఆర్థిక విధానాలు, వాటితో పాటే ప్రారంభమైన విద్యారంగ సంస్కరణలు పరిస్థితిని మార్చివేశాయి. మేథోవికాసం కన్నా, బట్టీ పట్టే చదువుకు, ర్యాంకుల సాధనకు విద్యార్థులను పరిమితం చేశాయి. ప్రైవేటు, కార్పొరేట్ విద్య విస్తరణతో తరగతి గదులు ర్యాంకర్లను తయారు చేసే కర్మాగారాలుగా మారాయి. ఖర్చుకు వెనకాడకుండా చదువును కొనిస్తున్నామని తల్లిదండ్రులు మురిసిపోయారుగానీ, తమ పిల్లలను తమ చేతుల మీదగానే కార్పొరేట్ సరుకులుగా మారుస్తున్న విషయాన్ని గుర్తించలేకపోయారు. ఫలితం దేశానికి చోదక శక్తులుగా ఉండాల్సిన యువతరం నీరుగారింది. నవ శక్తులు నిర్వీర్యమయ్యాయి. సొంత లాభం తప్ప మరేమి అవసరం లేదన్న కార్పొరేట్ సంస్కృతి మెదళ్లలోకి ఇంకిపోవడతో సమాజంలో జరిగే అన్యాయాలకు, అక్రమాలకు స్పందించడం తగ్గింది. మరోవైపు మత విద్వేష రాజకీయాలతో చిచ్చు రాజేసే సమిధులుగా ఒక సెక్షన్ విద్యార్థులు తయారవడం ఆందోళనకర స్థాయికి చేరింది. హిందుత్వ, కార్పొరేట్ దోపిడి విధానాల విష సమ్మేళనం దేశాన్ని, దానితో పాటు విద్యా వ్యవస్థను అథోగతికి తెచ్చింది. ఆదర్శాలు, ఉద్యమ స్ఫూర్తి అడుగంటాయి. కళాశాలల్లో మాదకద్రవ్యాల విచ్చలవిడి వాడకం భావి పౌరుల్ని మత్తులో ఉంచుతోంది. విద్యారంగ పరిరక్షణతో పాటు, సమాజ పురోగతికి బాటలు వేసే పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలి,ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు కార్యదర్శి చింతల శివ లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్,కాసుల నరేష్,జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్, నాయకులు వరుణ్,వంశీ, పవన్, కళ్యాణ్,విశాల్,విక్రమ్, శ్రీమాన్,సతీష్,వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.



## 3 స్వీపర్ పోస్టుల ఎంపికను లాటరీ డిప్ పద్ధతిలో ఎంపిక

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజా గొంతుక):శుక్రవారం ఐడిఓసిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక, మరియు 54 దరఖాస్తుదారుల సమక్షంలో స్వీపర్ పోస్టుల నియామకం కొరకు లాటరీ పద్ధతిలో డిప్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో ఎస్సీ మహిళ యశోద (1), జనరల్ మహిళ శివమ్మ(1), జనరల్ (ఆల్) కేటగిరిలో యం.లీలావతి (1) మొత్తం ముగ్గురు(3) స్వీపర్ కం నర్సింగ్ ఆర్డర్లీ ఆయుష్ మరియు హోమియోపతి నందు ఎంపిక చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కాట్రపల్లి గ్రామ అధ్యక్షుడిగా వాంకుడోత్ జగన్



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 23 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాట్రపల్లి గ్రామంలో పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దువాసి కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది గ్రామ అధ్యక్షుడిగా వాంకుడోత్ జీవన్ ను, ఉపాధ్యక్షుడిగా మారి కమలాకర్ మరియు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రవీందర్ తెలిపారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు కట్టుబడి పని చేస్తానని రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్ట పరిచేందుకు కృషి చేయాలి





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుకాంగ్రెస్ పార్టీ సంస్థ గత ఎన్నికల నిర్మాణంలో భాగంగా తెలంగాణ పిసిసి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక విద్యుత్ మరియు ప్రణాళికా శాఖ మాత్యులు మాన్యశ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మండల పరిధిలోని డి క్లస్టర్ లో దెందుకూరు, ఖమ్మంపాడు చిలుకూరు గ్రామాల్లో నూతన గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకునేందుకు సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికయ్యే అధ్యక్షులు అందరూ పార్టీని పటిష్టపరుస్తూ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు నిడమానూరు వంశీకృష్ణ చిలువేరు బుచ్చి రామయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ ఖమ్మంపాడు మాజీ సర్పంచ్ మొవ్వా వెంకయ్య బాబు చిలుకూరు మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల రాంబాబు, రావిరాల సత్యనారాయణ ఐతం ప్రసాద్ పగిడిపల్లి డేవిడ్ నన్నేబోయిన గంగరాజు అద్దంకి ప్రసాద్ తుమ్మల శ్రీను గ్రామ పెద్దలు జానపాటి శ్రీనివాసరావు జడ రాంబాబు ఇమ్మడి సాంబయ్య, బండారు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


## నూతన గృహా ప్రవేశ వేడుకలలో పాల్గొన్న...

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 పట్టణంలోని సంతోష్ నగర్ లో గద్వాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన ప్రభావతి ఆనందరావు ల నూతన గృహా ప్రవేశ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ. హాజరైనారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, పాతపాలెం ఆనంద్ గౌడ్,బరాసఆంజనేయులు,అయ్యప్ప,బీసన్న తదితరులు ఉన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో స్వాతంత్ర సమరయోధురాలు పగిడిపల్లి మాణిక్య%శీ% వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర%శీ%శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు సొసైటీ చైర్మన్.కోట వెంకటకృష్ణ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుపగిడిపల్లిడేవిడ్. గ్రామ శాఖ వూట్లరాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీ పగిడిపల్లి బాబు పగిడిపల్లి సంజీవయ్య పగిడిపల్లి మాధవరావు కోట వెంకటేశ్వర్లు కందుకూరి నరేష్ మరియు వారి కుటుంబ సభ్యులు పగిడిపల్లి భాస్కర్ గురుస్వామి శ్రీనివాసరావు ప్రసాద్ బాబు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్లతో రివ్యూ మీటింగ్

## నిర్వహించిన జోనల్ కమిషనర్,






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మే 23,ఈరోజు శేరిలింగంపల్లి లో ఉన్న జోనల్ కమీషనర్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ నూతన జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కాడే సహదేవరావు ఏర్పాటు చేసిన కార్పొరేటర్ లతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .అనంతరం వినతిపత్రంలో ఇచ్చి రామచంద్రాపురం డివిజన్ లో ఉన్న మీట్ మార్కెట్,మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్,సీసీ రోడ్ లు,బలవిహార్ పార్క్ లో లైటింగ్,గ్రీనరీ,హుందూ స్మశానవాటిక అభివృద్ధి,ముస్లిం స్మశాన వాటిక వద్ద కాంపౌండ్ వాల్,ఓల్డ్ రామచంద్రపురం రాయసముద్రం వద్ద ఉన్న నాగులమ్మ గుడి వద్ద రిటైనింగ్ వాల్,మయూరి నగర్ ట్రయాంగిల్ పార్క్ లో లైటింగ్ మరియు ఇతర ఇతర అభివృద్ధి పనుల గురించి చేర్పించిన కార్పొరేటర్ .

# ఆగిఉన్న కారు ని ఢీ కొట్టిన ఆటో

మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి తరలింపు

ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల కేంద్రంలో కన్మాన్ కాల్వ నుండి మరికల్ మీదుగా చౌడాపూర్ వస్తున్న ఆటో రోడ్డుపై ఆగి ఉన్న కారుని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇందులో కన్మాన్ కాల్వ గ్రామానికి చెందిన నర్సిములు(34) పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం కొరకు మహబూబ్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి అంబులెన్స్ లో తరలించడం జరిగింది.అక్కడి నుండి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది.






# చౌటుప్పల్ లో ఉమెన్

## ఫర్ ట్రీస్ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ- ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటి సంరక్షించే భాధ్యత తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కె. నరసింహారెడ్డి గారు అమృత మిత్రలకు సూచించారు . మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్, భారత ప్రభుత్వం వారు ప్రారంభించిన “ఏక్ పేడ్ మా కే నామ్” క్రింద మాతృ మూర్తులకు ఘనమైన నివాళి అర్పించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించటం జరిగిందని కమిషనర్ తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వస్తున్నటువంటి మార్పులను తట్టుకునేందుకు, పట్టణాల్లో పెరుగుతున్న వేడిని తగ్గించేందుకు, బ్లూ గ్రీన్ మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు అమృత మిత్ర కార్యక్రమం క్రింద మహిళా సంఘాల సభ్యుల చేత “ఉమెన్ ఫర్ ట్రీస్” కార్యక్రమం ప్రారంభించబడింది అనిమొదటి దశలో మునిసిపల్ అధికారులు , అమృత మిత్రలు లేదా సంఘ సభ్యులు పట్టణాలలో గుర్తించినటువంటి చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, ఓపెన్ ప్లేసులు, పార్కులు ఎక్కడైతే మొక్కలు నాటుటకు అనువుగా ఉంటుందో ఆ స్థలాన్ని గుర్తించడం జరుగుతుంది. రెండవ దశలో జూన్ 5వ తేదీ నుండి ఆగస్టు 31 తేదీ వరకు గుర్తించబడిన స్థలాలలో అమృత మిత్రుల చేత చెట్లు నాటడం వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. అని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఈ రాములు మేనేజర్ శ్రీధర్ రెడ్డి టి ఎం సి కవిత ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ - రేణు కుమార్ గారు, టి డబ్ల్యూ ఐ సునిల్ , కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది



# కారుని ఢీ కొట్టిన బులోరా వ్యాన్

ప్రజా గొంతుక,చౌడాపూర్:మండల కేంద్రంలో కారుని ఢీ కొట్టిన బులోరా వ్యాన్.చౌడాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రయాణిస్తున్న కారుని బులోరో (వ్యాన్) ఢీ కొట్టడం జరిగింది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఈ సంఘటనలో కారు ముందు భాగం కొంతవరకు డ్యామేజ్ కావడం జరిగింది.

# సూర్యాపేటలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలి

## నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి

## సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది

### చర్చా వేదిక లో వక్తల డిమాండ్





ప్రజా గొంతుక న్యూస్,(మే23) సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలని, నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది.చర్చా వేదిక జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఐఎంఏ సభ్యులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ల పై తనిఖీలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయని అన్నారు.పేద అమాయక ప్రజలే లక్ష్యం గా నకిలీ డాక్టర్ లు, అర్హత లేని రేడియాలజిస్ట్ లతో స్కానింగ్ సెంటర్ లు నిర్వహించడం ఈ తతంగం అంతా ఆలస్యంగా వెలుగు లోకి రావడం నకిలీ డాక్టర్ లతో నిర్వహిస్తున్న ఆస్పత్రులను, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీజ్ చేయడం ప్రజల చైతన్యం ఫలితమే నని అభిప్రాయ పడ్డారు.ఇప్పటి వరకు అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా పలు ఆస్పత్రులను మెడికల్ మాఫియా డబ్బులు సంపాదనే ధ్యేయంగా నిర్వహిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఇక వారి ఆటలు సాగవని తెలిపారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్,ఐఎంఏ అనుమతి లేకుండా నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జర్నలిస్ట్ లు,ప్రజా సంఘాలు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఏఎంఏ పోరాటం, నకిలీ ల ఉదంతం బాగోతాలను బహిర్గతం చేయడం తోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పై బదిలీ వేటు పడటం హర్షణీయమని చెప్పారు.పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు నకిలీ డాక్టర్ లతో ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహిస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక నుంచి నకిలీ డాక్టర్ ల బెడద లేకుండా పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రజా చైతన్యం దిశగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇదే విధానాన్ని కొనసాగించాలని పలువురు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక సూర్యాపేట ప్రతినిధులు కుంట్ల ధర్మార్జున్,తండు నాగరాజు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రాజీవ్, ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దాండ్గే, కార్యదర్శి డాక్టర్ రమేష్ నాయక్, సీనియర్ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, సైకియాట్రిస్ట్ వైద్యులు డాక్టర్ శిరీష, జర్నలిస్ట్ సంఘాల నాయకులు ఐతబోయిన రాంబాబు,బంటు కృష్ణ,తల్లాడ చందన్, రాపర్తి మహేష్, ఉయ్యాల నరసయ్య, మల్లికార్జున్, దుర్గం, బాలు, తండు వెంకటేష్ గౌడ్, రెడ్డి బిక్షం రూథర్, మామిడి శంకర్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మ గాని వినయ్, సూర్యాపేట పూర్వ మిత్ర మండలి అధ్యక్షులు బయ్య మల్లికార్జున్, సిపిఎం న్యూడెమోక్రసీ జిల్లా అధ్యక్షులు మందారి దేవిడ్ కుమార్, డిటిఎఫ్ జిల్లా నాయకులు రేపాక లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు నవిలే ఉపేందర్, ముద్ద బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు నిధులు

## కేటాయించడం హర్షనీయం..

బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రులకు ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల పదవీకాలం మూడు సంవత్సరాల ముందు నుండి బిల్స్ రాక చాలా ఇబ్బంది పడ్డారని గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు గౌరవం లేకుండా ఇష్టానుసారంగా ఎప్పుడు చూసినా ఎస్టిఓ ఫ్రీజింగ్ మాత్రమే ఉండేదని చాలా ఇబ్బంది పడ్డ సర్పంచులకు ఈ ప్రభుత్వం ఊరటనిస్తూ 153 కోట్ల రూపాయలను విడుదల చేసిందని దాదాపు పదివేల పెండింగ్ బిల్లులను క్లియర్ చేసినట్లు తెలిపారు. గ్రామ స్వరాజ్యం బలపడే విధంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి ఎంతో ఊరటను ఇచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. గత ప్రభుత్వంలో సర్పంచుల పదవీ కాలానికి మూడు సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులకు గురిచేసారనికొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు కారణమయ్యారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నో సందర్భాల్లో మాజీ సర్పంచులు తమ గోడు ఆవేదన నిత్యం వెల్లబోసుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నిధులు విడుదల చేసిందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి(డిసిసి అధ్యక్షులు జనగాం) కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు..

## మేళ్లచెరువు తహశీల్దార్ గా బాధ్యతలు

# స్వీకరించిన రాజేందర్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న నూకల రాజేందర్ రెడ్డి ని తహశీల్దార్ మేళ్లచెరువు బదిలీ చేయడంతో శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు గతంలో మేళ్లచెరువు తహశీల్దార్ గా పనిచేసిన జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా కు కేటాయించగా మోత్కూర్ మండల తహశీల్దార్ గా కొనసాగుతున్నారు.

## అడ్డూ అదుపూ లేకుండా యథేచ్ఛగా

# ఇసుక తరలింపు






ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం వాగు నుండి అధికార పార్టీ నాయకులు అడ్డగోలుగా ఇసుక తోడేస్తున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని శాఖా అధికారుల పనితీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. ?ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఇసుక దళారులు వేములూరు వాగును ఇష్టానుసారం తవ్వేస్తూ ‘జలసిరి’ని తరలించి జేబులు నింపుకొంటున్నారు. గరిడేపల్లి మండలం సర్వారం గ్రామ శివారులోని వాగు నుంచి కొన్ని నెలలుగా ఇసుక రవాణా కొనసాగుతోంది. ఇందుకోసం సుమారు 20 ట్రాక్టర్లను వాడుతున్నారు. వాగులో కూలీలతో ఇసుక సేకరించి ఒడ్డుకు తీసుకువచ్చి ట్రాక్టర్లలో నింపుకొని హుజూర్ నగర్ తరలించి అదును చూసుకుని అర్ధరాత్రి మరియు తెల్లవారు జాము సమయంలో ఒక్క ట్రక్కు ఇసుక సుమారు రూ.4000 నుండి 5000 వరకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# గుణాత్మక నాణ్యమైన

## విద్య అందించాలి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/నర్మెట్ట:మండలం లోని వెల్దంద లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును ( వేసవి శిబిరాన్ని) రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ జి.ఉషారాణి ,జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న , వయోజన విద్య సమన్వయ కర్త విజయ్ కుమార్,మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య మరియు సమ్మర్ క్యాంపు ఇన్చార్జ్ అంజిరెడ్డి శుక్రవారం రోజు సందర్శించారు..ప్రతి విద్యార్థి వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు పేర్కొన్నారు.నర్మెట్ట మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో జరుగుతున్న 5 రోజుల టీచర్ల శిక్షణ కార్యక్రమాలను అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య పర్యవేక్షించారు.ప్రతి టీచర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం పెంచాలని అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి పేర్కొన్నారు..జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు పట్టుకొమ్మలాంటి వారని వారిపైనే ప్రభుత్వ పాఠశాలలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సర ప్రభుత్వ నూతన పాఠ్య పుస్తకాలను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకి అందించారు.ఈ విద్యా సంవత్సరం కి సంబంధించిన స్కూల్ యూనిఫామ్స్ ను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.